సుదిమళ్ల.. ఆనాడు కేంద్రం!

- సమితి, బీడీఓ ఆఫీసులన్నీ ఇక్కడే
- మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గ్రామవాసి ఊకె అబ్బయ్య
- ఆ తర్వాత ఇల్లెందుకు పాలన మార్పు

ఇల్లెందు: కొందరికి హన్మంతులపాడుగా.. మరికొందరికి సుదిమళ్లగా తెలిసిన ఈ గ్రామం ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 150 ఏళ్ల చరిత్ర కలిగి పట్టణాన్ని తలపిస్తోంది. నూటికి 90 శాతం మంది ఈ పల్లెలోని వారంతా వ్యవసాయ సాగుదారులే. అయినా పల్లెలోని వీధులన్నీ సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లతో పట్టణాన్ని తలపిస్తుండగా.. మచ్చుకైనా పూరి గుడిసె కనిపించదు. గ్రామంలో పలువురు సింగరేణి, ఫారెస్టు, టీచర్, ఇతర శాఖల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. ఏళ్ల కిందట ఈ గ్రామం నుంచే పాలన కొనసాగగా.. ఆ తర్వాత ఇల్లెందుకు మారింది. ఇక ఈ గ్రామానికి చెందిన ఊకె అబ్బయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం విశేషం.

బ్రిటీష్ కాలం నుంచే..

బ్రిటీష్ కాలం నుంచి హన్మంతులపాడు (సుదిమళ్ల) విద్యాపరంగా అభివృద్ధి పథంలో ఉంది. ఇక్కడ ప్రొఫెసర్ హెమాండ్రాఫ్ అనే బ్రిటీష్ సామాజిక కార్యకర్త 15 మంది విద్యార్థులతో పాఠశాల ఏర్పాటు చేశారు. బ్రిటీష్ కాలంలోనే ఇక్కడ 4వ తరగతి వరకు బోధించచగా... హైదరాబాద్ రాష్ట్ర విలీనం తర్వాత రజాకార్ల సమయంలో పాఠశాలను వదిలేశారు. ప్రస్తుతం హనుమంతులపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల, రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, పశుసంవర్ధక శాఖ డిస్పెన్సరీ ఉంది. గ్రామపంచాయతీ కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. మండలంలోనే హనుంతులపాడు చెరువు పెద్దది. ఈ చెరువు కింద సుమారు 300 ఎకరాల వరకు ఆయకట్టు ఉండగా.. గొలుసుకట్టు చెరువు కావడంతో ఈ చెరువు నిండితే అనేక చెరువులకు నీరు అందుతోంది.



సుదిమళ్ల గ్రామం వ్యూ (ఇన్‌సెట్) గ్రామంలోని పాఠశాల

ఈ పల్లె నుంచే పాలన..

మండల వ్యవస్థ ఆవిర్భావానికి పూర్వం సుదిమళ్లలోనే సమితి, బీడీఓ కార్యాలయాలు ఉండేవి. ఇక్కడి నుంచే సుదీర్ఘ కాలం పాలన సాగింది. ఇల్లెందుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పల్లెలో మండల వ్యవస్థకు పూర్వం సమితి ప్రెసిడెంట్, బీడీఓ ఉండేవారు. తాలూకా పరిధిలోని పల్లెలకు పాలన ఇక్కడి బీడీఓ కార్యాలయం ద్వారా సాగేది. మండల వ్యవస్థ ఏర్పడ్డాక సుదిమళ్ల నుంచి పాలన ఇల్లెందుకు మారింది.

పల్లె నుంచి అసెంబ్లీకి..

సుదిమళ్ల పల్లెలో 260 గృహాలు, సమారు 1,500 జనాభా ఉంది. పూర్వ కాలంలోనే ఇల్లెందు నుంచి హనుమంతులపాడుకు పక్కా రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ పల్లెకే చెందిన ఊకె అబ్బయ్య మూడు దఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల నిధులతో గ్రామానికి అంగన్‌వాడీ, ఆరోగ్య ఉపకేంద్రం, అంతర్గత రహదారులు, డ్రైయిన్లు, గ్రావెల్, మెటల్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు.

అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ రావాలి..

- ప్రజల ఆదరాభిమానాలు మరువలేనివి
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

చుంచుపల్లి/కొత్తగూడెంరూరల్/కొత్తగూడెంఅర్బన్: నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా.. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలన్నా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం నందాతండా, హౌసింగ్‌బోర్డు, కొత్తగూడెం మార్కెట్, ఎదురుగడ్డ, అశోక్‌నగర్, శ్రీనగర్‌గొండ్లబజార్, హరిజనకాలనీ ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బాదావత్ శాంతి, సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు. కాగా, కొత్తగూడెంలోని పద్మశాలిభవన్‌లో ఆ సంఘం నాయకులతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు.



చుంచుపల్లి: నందాతండాలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వరరావు

వినూత్న ప్రచారం

ఎన్నికల నేపథ్యంలో పత్రికల్లో వస్తున్న ప్రకటనలు, యాడ్స్‌తో కొత్తగూడెం మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ దూడల బుచ్చయ్య వినూత్న ప్రచారం కొనసాగించారు. వివిధ పత్రికల్లో ప్రచురితమైన యాడ్స్, ప్రకటనలు, మేనిఫెస్టో కటింగ్స్‌ను ఒక్క దగ్గర చేర్చి, ప్లకార్డులుగా మార్చి బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

ప్రతీ పథకం ప్రజల కోసమే..

బీఆర్‌ఎస్ ప్రతి పథకం ప్రజల కోసమే అని వార్డు కౌన్సిలర్లు అన్నారు. గడపగడపకూ వనమా కార్యక్రమంలో భాగంగా సోమవారం వార్డుల్లో కౌన్సిలర్లు ఇంటింటి ప్రచారం చేశారు. దామోదర్, రూప, సాహేరాబేగం, విజయలక్ష్మి, అఫ్జలున్నీసాబేగం, గుమ్మడేల్లి కల్యాణి, మాచర్ల రాజకుమారి, బాలిశెట్టి సత్యభామ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



టేకులపల్లి : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే హరిప్రియ



బయ్యారం : ప్రచారంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

టేకులపల్లి: ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తాను గెలవడంతో పాటు రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యాన ప్రభుత్వం ఏర్పడితేనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ వెల్లడించారు. మండలంలోని మద్రాస్ తండా, బిల్లుడుతండా, చింతలంక, శంభుని గూడెం, చంద్రుతండా, కొత్తతండా(జి), గొల్లపల్లి గ్రామ పంచాయతీల్లో సోమవారం ప్రచారం చేసిన ఆమె ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి వేసి గెలిపించాలని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. ఈ సందర్భంగా బిల్లుడుతండా పంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకులు బానోతు రవి, లింగయ్య, జాగ్యా, హరి, తేజ్యా, గుగులోత్ నవీన్, లాలు, బానోతు కిషన్ బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి హరిప్రియ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ భూక్యా రాధ, నాయకులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు, చీమల సత్యనారాయణ, కిషన్,రామ, రాజేందర్, గలక తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే రాష్ట్రంలో చీకట్లే

బయ్యారం/ఇల్లెందురూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చీకట్లు అలుముకుంటాయని జెడ్పీ చైర్‌పర్సన్ బిందు అన్నారు. బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ సోమవారం బయ్యారం మండలంలోని వినోభానగర్‌లో ప్రచారం చేసిన ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాక ముందు కరెంట్ కష్టాలు ఉండేవని, కేసీఆర్ సీఎం అయ్యాక నిరంతర సరఫరా జరుగుతోందని తెలిపారు. సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీటీసీ భద్రయ్య, సర్పంచ్ వెంకన్న, ఉపసర్పంచ్ మహేశ్వరి పాల్గొన్నారు. అలాగే, ఇల్లెందు మండలంలోని తిలక్‌నగర్ గ్రామపంచాయతీలో హరిప్రియ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. నాయకులు గుడిబండ్ల శ్యాం, పాలపల్లి విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, మాచర్ల విజయ్‌కుమార్, సర్వేష్, లక్ష్మణ్, కోరం వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

సుజాతనగర్: కొత్త అంజనాపురంలోని జలగం వర్గానికి చెందిన పలువురు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. చూడపాక ఆదినారాయణ, జబ్బా కుమారస్వామి, బాలకృష్ణ, ఈసం రఘు, శ్రీను, తాటి కల్యాణ్, పవన్‌కల్యాణ్, ముక్తి రాజేశ్, తాటి రాంబాబు, జబ్బా గణేశ్, వజ్జా నర్సింహారావు, ప్రభాకర్, నరేశ్, ఎం.నర్సింహారావు తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం తులసిరెడ్డి, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా..

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జలగం వెంకట్రావు

కొత్తగూడెంఅర్బన్/చుంచుపల్లి: కొత్తగూడెం నియోజకవర్గంలో గతంలో చేసిన అభివృద్ధి కంటే రెట్టింపుగా చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జలగం వెంకట్రావు తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. చిన్నబజార్, పెద్దబజార్ ఏరియాల్లో వ్యాపారులను కలిసి తనను గెలిపించాలని కోరారు. భవిష్యత్‌లో కొత్తగూడెంను ఆదర్శ నియోజకవర్గం తీర్చిదిద్దడమే ధ్యేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇక జలగం వెంకట్రావును గెలిపించాలని కోరుతూ చుంచుపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో ఊకంటి గోపాల్‌రావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో నిస్వార్థ పాలన రావాలంటే వెంకట్రావును గెలిపించాల్సిన అవసరముందని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సింహం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. రాంజనేయకాలనీ సర్పంచ్ సరిత, ఎంపీటీసీ శారద, నాయకులు గౌతంపూర్ రాజు, గణేశ్, నాని, ఖలీల్, భాస్కర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



జలగం వెంకట్రావును సన్మానిస్తున్న వ్యాపారులు

సుజాతనగర్: నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోమారు గెలిపించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు కోరారు. సుజాతనగర్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ జలగం వారసుడిగా, ఎమ్మెల్యేగా ఎన్నో అభివృద్ధి పనులుచేశానని తెలిపారు. అభివృద్ధి భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడాలన్నదే తన ఆలోచన అని, అందుకోసం ప్రత్యేక కార్యాచరణ ఉందని చెప్పారు. కాగా, సుజాతనగర్ సర్పంచ్ సీకా కృష్ణవేణి జలగంకు మద్దతు తెలపగా, నాయకులు లింగం పిచ్చిరెడ్డి, చింతలపూడి జగన్, కొల్లి నరేంద్రబాబు, ఉబ్బనపల్లి మణికంఠ, తాళ్ళూరి శ్రీనివాసరావు, నర్రా అజయ్, యాకుబ్ అలీ, గూని వీరభద్రరావు, లావుడ్యా గోపి తదితరులు పాల్గొన్నారు.

తెల్లారకముందే ఇళ్ల ముందు..

సుజాతనగర్: పల్లెలో ప్రస్తుతం వరికోతలు ఊపందుకున్నాయి. రైతులు, కూలీలు ఉదయమే వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులకు ఓటర్ల ఇళ్లు తాళం వేసి కనపడుతున్నాయి. దీంతో తెల్లారేసరికే ఓటర్ల ఇంటి ముందు వాలిపోతున్నారు. కోడికూయక ముందే ఓటర్ల వద్దకు చేరి తమ అభ్యర్థికే ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. సాయంత్రం వచ్చి మళ్లీ కలుస్తాం అంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. సాయంత్రం 6 గంటల తరువాత ఓటర్లను ప్రత్యేకంగా కలిసి మన వైపే ఉండాలని అభ్యర్థిస్తున్నారు.

ఖర్చులకు ఇస్తాం.. ఓటేసి వెళ్లండి

సుజాతనగర్: పోలింగ్‌కు మరో మూడు రోజులే ఉన్న నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. అందివచ్చిన ఏ అవకాశాన్ని కూడా వదలకుండా ఓట్ల వేటలో పడ్డారు. ఈ నేపథ్యంలో బతుకుదెరువు కోసం వలసపోయిన వారి ఓట్లపై దృష్టి సారించారు. సుజాతనగర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వందలాది మంది ఓటర్లు హైదరాబాద్ ఇతర పట్టణాలకు పోయి అక్కడ వివిధ రకాల ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్నారు. వారితోపాటుగా ఉన్నత చదువుల కోసం వెళ్లిన వారు కూడా ఉన్నారు. వారందరూ అక్కడ ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ ఓట్లు మాత్రం వారివారి స్వగ్రామాల్లోనే ఉన్నాయి. దీంతో వారందరినీ పోలింగ్ రోజు రప్పించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. వివిధ పార్టీల నాయకులు వలస ఓటర్ల ఫోన్ నంబర్లు

సేకరించి తమ పార్టీకే ఓటు వేయాలని సంప్రదింపులు జరుపుతున్నారు. అన్ని పార్టీల నాయకులు వారితో ఫోన్లో మాట్లాడుతూ తమ పార్టీకే ఓటు వేయాలని కోరుతున్నారు. కాగా, పోటాపోటీగా ప్రచారాలు, ఎత్తులకు పైఎత్తులు వేసుకుంటున్న అభ్యర్థులు వలస ఓటర్లపై దృష్టి సారించడంతో ఓటుకు మరింత డిమాండ్ పెరిగిపోయింది. ఒక్కో ఓటుకు రూ.2 వేల నుంచి రూ.4 వేలు ఆఫర్ చేస్తున్నట్లు తెలిసింది. రవాణా ఖర్చులు అదనంగా ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ రాజ్యంలో కష్టాలకు చెక్

ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య

టేకులపల్లి: ఈ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం ఖాయమని ఇల్లెందు అభ్యర్థి కోరం కనకయ్య తెలిపారు. ఆతర్వాత ప్రజల కష్టాలు తీరుతాయని చెప్పారు. టేకులపల్లి మండలంలోని ఎర్రాయిగూడెం, చింతలకట్ట, పెట్రాంచెలక, తుమ్మలచెలక స్టేజీ, కుంటల్ల గ్రామపంచాయతీల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించిన ఆయన చేయి గుర్తుపై వేసి తనను గెలిపించాలని కోరారు. నాయకులు బానోతు సుజాత, పూనెం సురేందర్, భూక్య దేవా, ఊకె రామకృష్ణ, చీమల నాగరత్నం, ఇస్లావత్ రెడ్యానాయక్, కాలె ప్రసాదరావు, చంద్రకళ, నర్సింగ్ లక్ష్మయ్య, మోకాళ్ల పోశాలు, సర్దార్, రావూరి సతీష్, గడ్డం మధు రెడ్డి, చంటి, గణేష్, మంగీలాల్, పూన్యా, సంజయ్, భద్రు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

పాల్వంచ: బీఆర్‌ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ ముఖ్య అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో టీపీసీసీ నాయకులు నాగా సీతారాములు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో నాయకులు ఎస్‌కే చాంద్‌పాషా, వీరూనాయక్, సూరిబాబు, సూర్యకిరణ్, దేవ, కాపా శ్రీనివాసరావు పార్టీలో చేరడంతో కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాలే జానకీరెడ్డి, బద్ది కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లి: తుమ్మలచెలకలో మాట్లాడుతున్న కోరం కనకయ్య

రిటైర్డ్ జీఎం సైతం..

కొత్తగూడెంరూరల్: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గొల్లపల్లి దయానందరావు, జేబీ శౌరీ, అంతోటి నాగేశ్వరరావు, మందా హనుమంత్, కూసపాటి శ్రీనివాసరావు, మారపాక రమేష్, గుండా రమేశ్ పాల్గొన్నారు.

పోలింగ్ పెరిగేదెక్కడ.. తగ్గేదెక్కడ?

ఇల్లెందు: గత ఎన్నికల్లో ఇల్లెందు నియోజకవర్గ ఓటింగ్ గణనీయంగా పెరిగింది. 2014లో 79శాతం నమోదు కాగా, 2018లో 82శాతం దాటింది. అయితే, 50శాతం ఓటింగ్ దాటని పోలింగ్ కేంద్రాలు కూడా రెండు ఉన్నాయి. దీంతో ఈసారి ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువ ఓటింగ్ నమోదవుతుందనే చర్చ మొదలైంది. ఈనేపథ్యాన ముందు నుంచే అధికారులు అత్యధికంగా పోలింగ్ నమోదయ్యేలా కళాబృందాల ద్వారా చైతన్యపరుస్తున్నారు.

గత ఎన్నికల్లో ఇలా...

2018 ఎన్నికల్లో ఇల్లెందు పట్టణంలోని 107 పోలింగ్ కేంద్రంలో 48 శాతం నమోదు కాగా, రాఘబోయినగూడెంలోని 120వ నంబర్ పోలింగ్ కేంద్రంలో 48శాతంగా నమోదైంది. ఇవే తక్కువ శాతం కాగా... మిగతా అన్ని కేంద్రాల్లో 80శాతం పైగా పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 1,96,798 మందికి గాను 1,61,560 మంది(82శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

జూలూరుపాడు: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని సోమవారం కూడా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు, యువతులు ఆయా గ్రామాల్లోని ఆలయాలకు వెళ్లి దీపాలు వెలిగించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు పౌర్ణమి ఉండటంతో తెల్లవారుజాము నుంచి పాపకొల్లు శ్రీఉమాసోమలింగేశ్వరాలయం, వెంగన్నపాలెం శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం, కాకర్లలోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించారు.

ఇల్లెందు మండలంలో..

ఇల్లెందురూరల్: కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. మహిళలు ఉపవాసదీక్ష పాటించడంతోపాటు తెల్లవారుజామునే శివాలయాల్లో బిల్వ దళాలు, జిల్లేడు పూలతో ప్రత్యేక పూజ చేసి పాలతో శివలింగానికి అభిషేకం చేశారు. అనంతరం మహిళలు దీపాలు వెలిగించారు.

సుజాతనగర్‌లో..

సుజాతనగర్: స్థానిక శివాలయంలో సోమవారం లింగోద్భవ అభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించారు.

పాల్వంచలో..

పాల్వంచ: పట్టణంలోని ఆత్మలింగేశ్వరాలయంలో లక్షదిపోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు.



పాల్వంచ: ఆత్మలింగేశ్వరాలయంలో నంది వద్ద పూజలు చేస్తున్న భక్తులు



సుజాతనగర్: దీపాలు వెలిగిస్తున్న భక్తులు



జూలూరుపాడు: పాపకొల్లు శివాలయంలో..



జూలూరుపాడు: వేణుగోపాలస్వామి ఆలయంలో..



ఇల్లెందురూరల్: శివాలయంలో



పాల్వంచ: ఆత్మలింగేశ్వరాలయంలో..

క్లుప్తంగా

పాల్వంచ భూ సమస్యలు పరిష్కరిస్తా..



మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

పాల్వంచ: పాల్వంచలో భూముల రిజిస్ట్రేషన్ జరగక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిస్తానని సీపీఐ కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తెలిపారు. పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో సోమవారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. 817, 999 తదితర సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. నాయకులు నాగా సీతారాములు, కనగాల అనంతరాములు, నూకల రంగారావు, జాలే జానకీరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారులు సీపీఐకి మద్దతు తెలపాలి

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని తొలి, మలి ఉద్యమకారులంతా కాంగ్రెస్ బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థికి మద్దతు తెలపాలని 1969 ప్రత్యేక తెలంగాణ సమరయోధుల సంఘం అధ్యక్షుడు వి.శాంతిరామ్ కోరారు. సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ హామీలు ఇచ్చిననేపథ్యాన కూనంనేనిని గెలిపించాలన్నారు. నాయకులు చింతలచెర్వు గెర్షోము, వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశ్‌రావు, సారయ్య, చాంద్, గౌతమ్ పాల్గొన్నారు.

జోరుగా పలు పార్టీల ప్రచారం

సింగరేణి(కొత్తగూడెం): అసెంబ్లీ బరిలో నిలిచిన పలు పార్టీల అభ్యర్థులు, నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం జీకేఓసీ, ఆర్‌సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాపుల్లో బీఎస్పీ అభ్యర్థి ఎర్రా కామేశ్ ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సాయి, చెనిగరపు నిరంజన్‌కుమార్, గంధం మల్లికార్జున్‌రావు, నాని, సందేల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ఇంటింటి ప్రచారం..

టేకులపల్లి: బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్ సోమవారం టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్, చింతోనిచెలక, బొమ్మనపల్లి, శంభుని గూడెం, తడికలపూడి, కోక్యాతండా, తావుర్యా తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పూనెం రామస్వామి, రంజిత్, పద్మ, అరుణ పాల్గొన్నారు. సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణ గుర్తు సుత్తీ కొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఈసం నర్సింహారావు, కడుదుల వీరన్న తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ల కృష్ణను గెలిపించాలని కోరుతూ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, భూక్య హర్జ్యా, ఎట్టి నర్సింహారావు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు గుమ్మడి అనురాధను గెలిపించాలని, ఎయిర్ కండీషనర్ గుర్తుపై ఓటువేయాలని ధర్మపురి వీరబ్రహ్మాచారి, జర్పుల సుందర్, కాంపాటి పృథ్వీ తదితరులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గుగులోత్ భద్రు తన అనుచరులతో కలిసి మండలంలో ప్రచారం చేశారు.